# గ్యారెంటీల అమలు సాధ్యం కాకపోతే గద్దె దిగండి

**-కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్**
**-బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము**

వనపర్తి జులై 4 (చైతన్య గళం): లేని పోని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను, మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము, జిల్లా బిజెపి మహిళా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో గురువారం వనపర్తి జిల్లా



కలెక్టర్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బచ్చురాము మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను, మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయపన చేస్తున్నారనికాలయాపన చేస్తే సహించేది లేదన్నారు. హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఇదే తరహాలో వ్యవహరిస్తే ప్రజల తరపున, రైతుల తరపున బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన నెలకు 2500రూపాయలు ఏమైనట్లని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సాధ్యంకాని హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజాభిప్రాయం పేరిట కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. వెంటనే ప్రభుత్వం మహిళలకు, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన, మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన్ రంగా విగ్రహ ఆవిష్కరణ ముఖ్య అతిథులుగా పాల్గొన్న రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్ (చైతన్య గళం): కూకట్ పల్లి ఎల్లమ్మబండ పరి ధిలో వంగవీటి మోహన్ రంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, మాధవరం కాంతారావు, ముమ్మరెడ్డి ప్రేమ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ జే కే శేఖర్ యాదవ్ బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో సాయి నేత మహేష్ రవి భాస్కర్ రావు శ్రీనివాస్ సత్యనారాయణ రాంబాబు సురేష్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో పాల్గొన్న 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జులై 4 (చైతన్య గళం): సాయిబాబా నగర్ ఏ. ఎస్. ఆర్. నగర్ లో శ్రీ అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ అల్లూరి సంబరాలు కోసం కృషి చేసిన క్షత్రియ సేవా సమితి జాయింట్ సెక్రటరీ ప్రదీప్ వర్మ మరణంమనకి తీరని లోటు అని అయన చేసిన సేవలు స్మరించుకుంటూ 2 నిముషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈకార్యక్రమానికి నర్సింహా రావు, భిక్షపతి, గణేష్, సంతోష్, శ్రీకంత్, మనోజ్ వర్మ, సూరిబాబు, దుర్గారావు, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి,గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

**-జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి**

వనపర్తి జులై 4 (చైతన్య గళం): తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు అయిన దొడ్డి కొమరయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి అన్నారు.బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఐ.డి.ఒ.సి. ప్రాంగణంలో నిర్వహించగా జడ్పి చైర్ పర్సన్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి దొడ్డి కొమరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబుల ఆగడాలకు




విరుద్ధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని తొలి అమరుడు అయ్యాడని గుర్తు చేశారు. నవాబుల కాలంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యం లేదని రైతులు, మహిళలపై నవాబు కాలంలో జరిగిన అన్యాయాలను అడ్డుకొని తన ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. భారత దేశంలో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ప్రభుత్వాలు మంచి పరిపాలన అందిస్తున్నాయని, ఇటీవలే కేంద్రప్రభుత్వం క్రిమినల్ చట్టాలను సవరించి కొత్త సీఆర్ పిసి, ఐ.పి సి చట్టాలను అమలులోకి తెచ్చిందన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారత దేశంలో శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కొరకు పోరాటం చేసిన వీరులను ఎప్పటికీ మరచిపోవద్దనీ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రం, దేశం అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని సూచించారు. బి సి సంక్షేమ శాఖ అధికారి సుబ్బా రెడ్డి, జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ స్ఫూర్తిగా నాయకులు ఎదగాలి

**-పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలలో వుండాలి**
**-కెసిఆర్ పైఈర్ష్యా**
**ద్వేషాలతో తెలంగాణ అభివృద్ధి అడ్డుకున్నారులి**
**-జెడ్పిటిసి,ఎంపీటీసీ ల సన్మాన కార్యక్రమంలో**
**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

వనపర్తి జులై 4 (చైతన్య గళం): పదవీ కాలం ముగిసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన నివాసంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యులను సన్మానం చేసి పదవీ కాలం దిగ్విజయంగా ముగించుకునందుకు మాజీ మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా




మాజీమంత్రి మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని పదవిలో ఉన్నపుడు చేసిన మంచిపనులు శాశ్వతంగా నిలిచిపోతాయి అని అన్నారు. 10ఏండ్లు కెసిఆర్ తెలంగాణలో అద్భుతంగా అభివృద్ధి చేశారని అన్నారు. జరుగుతున్న అభివృద్ధిపై ఈర్ష ద్వేషాలతో దుష్ప్రచారం చేసి కెసిఆర్ ను ఓడించి అభివృద్ధి అడ్డుకున్నారని అన్నారు. తెలంగాణ ద్రోహి చంద్రబాబు మళ్ళీ మన రాష్ట్రంలో జోక్యం చేసుకుంటున్నాడని తెలంగాణ ద్రోహుల పట్ల అప్రమత్తంగా వుండాలని పిలుపునిచ్చారు. పదవీ కాలం ముగిసిన ప్రజాప్రతినిధులు ప్రజలలో కలసిపోయి మళ్ళీ గెలిచిరావాలని కోరారు. మీకు అండగా వుంటానని ఏటువంటి ప్రలోభాలకు లొంగకుండా పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. సన్మాన గ్రహీతలలో కృష్ణా నాయక్, సేనాపతి, సమ్యానాయక్, పద్మ వెంకటేష్ ఎం.పి.టి. సీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య ,వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్, పి.రమేష్ గౌడ్, పరంజ్యోతి, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ళ.కృష్ణయ్య,వేణు ,వెంకటస్వామి,తిరుపతయ్య ,చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు

### దొడ్డికొమరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కై పోరాడాలి

**-సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ..**



కుత్బుల్లాపూర్ జులై 4(చైతన్య గళం) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డీ కొమరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర ప్రభుత్వ కార్మిక మతోన్మాద విధానాలపై పోరాడాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ పార్టీ ఆఫీసులో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78 వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ 1946 లో తెలంగాణ ప్రాంతం లో వెట్టికి వ్యతిరేకంగా, భూమి, భుక్తి వెట్టి చాకిరి విముక్తి నిజాం నవాబు, దొరల భూస్వామ్య వ్యవస్థ కు వ్యతిరేకంగా సామాన్యులు ఆయుధం పట్టి ఎర్రజెండ నాయకత్వంలో పోరాటం చేసి చాకిలీ ఆయిలమ్మ భూమీ పై కన్నేసిన ఇసునూర్ రామ చంద్ర రెడ్డి కి వ్యతిరేకంగా ప్రజలందరూ కదివెండి గ్రామంలో జరిపిన ర్యాలీ లో దొరల భూస్వామ్య గుండాలు జరిపిన కాల్పుల్లో మరణించిన వీరుడు కొమరయ్య అన్నారు... కొమరయ్య మరణం యావత్ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి చివరకి నైజాం నవాబు గోరి కట్టి దున్నే వానికి భూమీ హక్కు సాధించుకున్న చరిత్ర ఎర్ర జెండా నాయకత్వం నడిసిన తెలంగాణ రైతాంగ పోరాటానికి ఉందన్నారు. ఈ 78 ఏండ్ల చరిత్రలో నేడు కేంద్రం లో ఉన్నా బిజేపి ప్రజలను విభజించు పాలించు అనే బ్రిటిష్ దోపిడీ విధానాన్ని నేడూ అమలు జరుపు తున్నారన్నారు. నిరుద్యోగం, అధిక ధరలు,ప్రయివేటీకరణ,ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేంద్రము లోనీ బిజేపి సంకీర్తన ప్రభుత్వ కార్మిక చట్టాల సవరణ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ , మత రాజకీయాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక ఐక్య పోరాటాలకు సిద్దం కావాలని అయన కొరారు. ఈ కార్ర్యమంలో సిపిఎం సీనియర్ నాయకులు జి వెంకన్న గారు పార్టీ మండల కమిటీ సభ్యులు ఆర్. స్వాతి ఎస్కే బురాన్. కే శీను కరుణాకర్ సాధులు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్ విజయవంతం

**-నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి**
**-కేంద్ర విద్యా శాఖ మంత్రిని భర్తరఫ్ చేయాలి**
**-నీట్ పేపర్ లీకేజ్ ను నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆందోళన**

వనపర్తి జులై 4 (చైతన్య గళం): నీట్ పరీక్ష లీకేజ్ పై సమగ్ర విచారణ జరిపి ఎన్ టి ఏ ను రద్దు చేయాలని పరీక్షల లీకేజీ పై కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాని మోడీ భాధ్యాతాయుతంగా సమాధానం చెప్పి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని లీకేజ్ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యు, ఎన్ ఎస్ యు ఐ, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఎన్ఎస్ యు ఐ మండల కార్యదర్శి ఎత్తం చరణ్.లు మాట్లాడుతూ.. నీట్ లీకేజ్ వ్యవహారం అత్యంత



దుర్మార్గమని 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో బిజెపి ప్రభుత్వం ఆటలాడుకుంటుందని వారు మండిపడ్డారు. దీనికి బాధ్యత వహిస్తూ తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ గత చరిత్ర మొత్తం లీకేజీ ల పర్వంగా ఉందన్నారు. విద్యావ్యవస్థను లీకేజీల వ్యవస్థగా మార్చిన ఘనత కేంద్ర బీజేపీదే అన్నారు. ఎన్ టి ఏ ను రద్దు చేసేంతవరకు విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించేంతవరకు ఈ పోరాటం ఆగదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ.భానుప్రకాశ్ .అశోక్.లింగ స్వామి. అరవింద్. జస్వంత్.మహేష్. యుగేందర్, ఏ ఐ వై ఎఫ్ నాయకులు ఎత్తం మహేష్, ఎత్తం విష్ణు,.చంద్రశేఖర్, రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లేష్ రమేష్,ఈశ్వర్, కుమార్ నాయకులు గోవర్ధన్,శరత్,గిరిజన విద్యార్థి సంఘం నాయకులు రాకేష్ నాయక్ సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

